ప్రజా మంటలు
గురువారం 19 - 03 - 2026

# అసెంబ్లీ ముట్టడిస్తారని రైతు నాయకుల ముందస్తు అరెస్ట్

-జగిత్యాల మార్చి 18 (ప్రజా మంటలు) :మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలఏర్పాటుపై రైతన్నల ఉద్యమ బాట అసెంబ్లీ ముట్టడిస్తారని రైతు నాయకుల ముందస్తు అరెస్ట్ జగిత్యాల రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తో అసెంబ్లీ ముట్టడి కి సమాయాత్తమైన రైతు నాయకులను ఉదయం నుండి ముందస్తు అరెస్ట్ లకు తెరదీశారు పోలీసు యంత్రాంగం, జిల్లా కేంద్రానికి దగ్గర ఉండే రైతు ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి, బందెల మల్లయ్య లను జగిత్యాల రూరల్ పోలీస్ లు , రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి లను ఇబ్రహీంపట్నం,చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి, మారు మురళీ ధర్ రెడ్డి, గురిజాల రాజి రెడ్డిలను మెట్ పెల్లి లో, కొడుమ్యాల లో నరసింహ రెడ్డి,భూషణ్ రావు పేట్ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి, రిక్కల సంజీవ్, గడ్డం శేఖర్, కందిరి కిషన్ లను కథలాపూర్, నేరెళ్ల భూమా రెడ్డి లను మాల్యాల పోలీస్ లు అరెస్ట్ చేశారు. ఈ




సందర్భంగా పన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన మక్కల కు మద్దతు ధర 2400 అయితే బహిరంగ మార్కెట్ లో 1600–1800 మాత్రమే పెడుతూ దళారులు రైతులను మోసం చేస్తుంటే మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చెయ్యాలని 15 రోజుల క్రితం జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం తో పాటు, మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినా నిర్లక్ష్యం వీడకపోవడంతో అసెంబ్లీ ముట్టడికి సిద్దమైన రైతు నాయకులను ఇలా ముందస్తు అరెస్ట్ లు చేయడం హేయమైన చర్య అని, ఓ వైపు వాతావరణ శాఖ సైతం 15 రోజుల క్రితమే అకాల వర్షాల హెచ్చరిక లు జారీ చేసిన నేపథ్యంలో, రెండు రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు పండిన పంటను నష్టపోయే పరిస్థితి దృష్ట్యా ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు, భూషణ్ రావు పేట్ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓ వైపు మంత్రి తుమ్మల మాట్లాడుతూ వడ్లు కొనుగోలు చెయ్యం ప్రత్యామ్నయ పంటలు పండించాలని చెపుతూనే రైతులు పండించిన మక్కల కొనుగోలు కేంద్రాలా ఏర్పాటులో జాప్యంతో రైతులను ముంచుతున్నారు, రైతుల కోసం పోరాడుతున్న రైతు నాయకులను ఇలా ముందస్తు అరెస్ట్ లు చేయడం లో ఉన్న శ్రద్ధ కొనుగోలు కేంద్రాలపై పెట్టాలని హెచ్చరించారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకై ఎమ్మెల్యేకు

**వినతి పత్రం అందచేసిన వంజరిపల్లి గ్రామస్తులు**



**జగిత్యాల రూరల్ మార్చి 18 (ప్రజా మంటలు)** :మండలం వంజరు పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన వంజరు పల్లి గ్రామరైతులు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగమల్లయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుల పరిస్థితేంటి

**డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వసతులు కల్పించరా-మండలిలో ఎమ్మెల్సీ ఎల్.రమణ**



**జగిత్యాల మార్చి 18 ( ప్రజా మంటలు)**శాసనమండలి సభలో గళం విప్పిన ఎమ్మెల్సీ ఎల్ రమణ శాసనమండలి సమావేశంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ.జగిత్యాల నియోజకవర్గం జగిత్యాల పట్టణంలో గత ప్రభుత్వం నిరుపేదలందరికీ పక్కా ఇండ్లు ఉండాలని ఉద్దేశించి మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో పేద ప్రజలందరిని ఉద్దేశించి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను నిర్మించడం జరిగింది. దానిలో భాగంగా జగిత్యాలకు అతి చేరువలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జగిత్యాల పట్టణంలో డబుల్ బెడ్రూంలో ఇళ్లను నిర్మించడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటివరకు వారికి సరియైన మౌలిక వసతులు మరియు రవాణా సౌకర్యాలు లేకపోవడం చాలా బాధాకరం మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ లేకపోవడం వల్ల అక్కడ నివసిస్తున్న ప్రజలు ఓటు వేయడానికి కూడా రావడానికి ఇబ్బంది పడడం జరిగింది కావున దయచేసి వెంటనే నూక పెల్లి డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీ వాసులకు త్రాగునీరు, డప్పింగ్ యాడ్ సమస్య,తో చర్మవ్యాధుల సమస్యలు అనారోగ్యాల బారిన పడుతున్నారని మౌలిక వసతులు మరియు రవాణా సౌకర్యాలు కల్పించాలని అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్, సారంగాపూర్ మండలాల్లో మొక్క జొన్న పంటల కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఇటీవల వడగళ్ల వానలకు రైతుల పంట నష్టానికి కారణమైనది కావున వెంటనే ప్రభుత్వం రైతుల పంట నష్టానికి కారణం కాకుండా రైతులకు పంటను విక్రయించు కోవడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని ఎమ్మెల్సీ ఎల్ రమణ శాసన మండలి సభలో స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## జగిత్యాల పట్టణంలో హోటల్లు, రెస్టారెంట్లపై పౌరసరఫరాల అధికారుల తనిఖీలు



**జగిత్యాల మార్చి 18 (ప్రజా మంటలు)** :కమీషనర్ పౌరసరఫరా, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల కార్యాలయ సిబ్బంది జగిత్యాల పట్టణంలోని వివిధ హోటళ్లు, రెస్టారెంట్లలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న గృహ వినియోగ (డొమెస్టిక్) వంటగ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారనే సమాచారంతో, అధికారులు ఈ ముందస్తు దాడులు చేపట్టారు.ఈ తనిఖీల్లోభాగంగా పట్టణంలోని వివిధ హోటల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న 17 మంది పై 6 ఎ కేసు నమోదు చేసి వెంటనే అట్టి డొమెస్టిక్) వంటగ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు.ఈ తనిఖీలో భాగంగా సహాయ పౌరసరఫరాలఅధికారి (ఏ సి ఎస్ ఓ),పౌరసరఫరాల నాయబ్ తహసిల్దార్లు మరియు పౌర సరఫరాల ఇనస్పెక్టర్లు స్వయంగా పాల్గొన్నారు. వాణిజ్య అవసరాలకు సబ్సిడీపై వచ్చే గృహ వినియోగ సిలిండర్లను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని అధికారులు ఈ సందర్భంగా వ్యాపారులను హెచ్చరించారు.

## విశ్వ గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో

**ఉగాది ఉత్సవాలు పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి**



**జగిత్యాల మార్చి 18 (ప్రజా మంటలు)** :విశ్వ గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్.ఇట్టి కార్యక్రమములో సంఘ సభ్యులు చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మరియు కౌన్సిలర్లు బొల్లరపు గిరిధర్ స్వప్న, దయాల చంద్రకళ శంకర్, బదుగు పద్మ రాజేందర్, సిరిపురం శ్రీలత రాజేందర్ గార్లను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గాయత్రి పరివార్ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందిస్తూ చేస్తున్న సేవలను ప్రశంసించారు. వీరి సేవలు ఇలాగే కొనసాగాలని కొనియాడారు. మున్సిపాలిటీ పరముగా సహాయ సహకారములు అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కొమురవెల్లి లక్ష్మీనారాయణ, గుండేటి రాజు మరియు కార్యవర్గం సభ్యులు ఉన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ ఆహ్వాన పత్రిక

**మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్ కు అందజేత**



**జగిత్యాల మార్చి 18 ( ప్రజా మంటలు) :** పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం – పద్మశాలి సేవ సంఘం సభ్యులు, శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంబాల రామ్ కుమార్ , సంఘ అధ్యక్షులు బోగ గంగాధర్ , బోగ రాజ్ కుమార్, గాదసు రాజేందర్ , మానపూరి మహేష్ , కొక్కుల ప్రభాకర్ , కస్తూరి నరేష్ , కొప్పు సందీప్ , వేముల శంకర్ పాల్గొన్నారు.

## గాయత్రి జ్ఞాన మందిర అభివృద్ధికి సహకారం

**చైర్మన్ వాణి శ్రీనివాస్**



**జగిత్యాల (రూరల్) మార్చ్ 18 (ప్రజా మంటలు):** గాయత్రి జ్ఞానమందిర అభివృద్ధికి తాను సహకారం అందిస్తానని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిడ్ల వాణి శ్రీనివాస్ తెలిపారు. ఆధ్యాత్మిక సేవలో పుణితమవుతున్న శ్రీ విశ్వ గాయత్రి పరివార్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ఆయన కొనియాడారు.బుధవారం అమావాస్య సందర్భంగా గురూజీ అశోక్ గుప్తా పర్యవేక్షణలో, కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గాయత్రి మహా యజ్ఞంలో చైర్మన్ వాణి శ్రీనివాస్, మహిళా కౌన్సిలర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు కౌన్సిలర్లకు వేద ఆశీర్వాదం అందించి, తీర్థప్రసాదాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ గుండేటి రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, గాయకుడు తెల్ల మురళి మధు, కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్, బొల్లారపు స్వప్న, బదుగు పద్మ రాజేందర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, నాగరాజు, అరవ లక్ష్మీరాజు, నాగభూషణం, ఎల్లా గంగారాజం, నాగేంద్ర చారి, అమర్నాథ్, మల్లేశం, కొమురవెల్లి లక్ష్మీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ కిట్టు

**అందచేసిన బి జె పి నాయకులు**



**హుస్నాబాద్,మార్చి 18,(ప్రజా మంటలు)** :అక్కన్నపేట మండల కేంద్రంలో విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా విశ్వకర్మ కిట్టును అందజేసిన అక్కన్నపేట బిజెపి మండల నాయకులు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి పదకం ద్వారా లబ్ధి పొందిన అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన కందుకూరి అరుణాచారికి ఈరోజు కిట్టు అందజేయడం జరిగింది. కందుకూరి అరుణాచారి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకంలో మాకు ఈ కిట్టూ వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది మేము మోడీ గారి విశ్వకర్మ యోజన పథకంలో అప్లై చేసుకుని క్లాసు కు సిద్దిపేటలో క్లాసు అటెండ్ చేసుకొని మాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రావడం చాలా సంతోషం చేతువృత్తులకు చేయూతను అందిస్తూ కులాలను నూతన పద్ధతిలో కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి అలాగే మాకు తిట్టును అందించిన అక్కన్నపేట మండల బిజెపి నాయకులకు కృతజ్ఞత అభివందనాలు తెలియజేస్తున్నాను. కిట్టు అందించిన వారిలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు మండల ప్రధాన కార్యదర్శిలు చెరుకు సంపత్ మడక రవికుమార్ బిజెపి మహిళా మోర్చా మాజీ ఉపాధ్యక్షురాలు మేడమైన సరూప బిజెపి ఎస్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ సంజీవరెడ్డి జగదీశ్వర చారి పల్లె ప్రభాకర్ రెడ్డి నేరెళ్ల రమేష్ బొంకురి రజినీకాంత్ గంపల మధు మిట్టపల్లి సత్యనారాయణ రమేష్ రాజు తదితరులు ఉన్నారు.

## జూబ్లీ హిల్స్ లో మహిళల ముందస్తు ఉగాది సంబరాలు





**సికింద్రాబాద్, మార్చి 18 (ప్రజామంటలు):** హైదరాబాద్ లోని దస్పల్లా జూబ్లీహిల్స్‌లో మహిళలు బుధవారం ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. మిస్సెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విన్నర్ సుధా దేవి నాయుడు చీఫ్ గెస్ట్ గా పాల్గొనగా, సుధా రెడ్డి, భావ్య రెడ్డి, రేణు, శైలజ, సంగీత రెడ్డి, స్వర్ణ, ప్రణతి తదితర మహిళలు వేడుకల్లో భాగమయ్యారు. ఉగాది సందర్భంగా మహిళలు మామిడి ఆకులతో అలంకరించిన వేదికపై వేప పువ్వు మామిడికాయలు, బెల్లం, కొబ్బరి పౌడర్,తదితర పదార్థాలతో ఉగాది పచ్చడి చేసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. వివిద ఫోజులతో ఫోటోలు తీసుకొని, ఎంజాయ్ చేశారు.

## అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మెట్ పల్లి డిప్యూటీరెంజర్ బి అరుణ్ కుమార్**



**ఇబ్రహీంపట్నం మార్చ్ 18 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ )** :అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి డిప్యూటీరెంజర్ అరుణ్ కుమార్ అన్నారు. ఇబ్రహింపట్నం మండల లోని వేములకుర్తి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం నిప్పు అడవికి ముప్పు కార్యక్రమన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులచే మానవహారం నిర్వహించి, పాఠశాల అవరణం లో అడవుల రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనతరం అదికారులు మాట్లాడుతు ఈసందర్భంగా అయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు అడవులు రక్షణ కోసం కృషి చేయాలన్నారు .అడవికి వెళ్లే పశువుల, గొర్రెల కాపరులు, అటవీ ఉత్పత్తులను సేకరించే వారివల్ల అడవికి నిప్పు పెట్టడం వల్ల క్రమేణా అటవీ విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు.దీనివల్ల ఏటా వర్షపాతం కూడా తగ్గిపోతోందన్నారు. అడవులకు నిప్పు పెట్టే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటయన్నారు.వేసవి కాలంలో అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ రెంజర్ వి సురేష్ కుమార్,సెక్షన్ అదికారి సయ్యద్ ముస్తాక్ అలి,అటవీ బిట్ అదికారులు మదుసుధన్,ఎస్ ప్రదీప్, ఎ శ్రావణ్ కుమార్, ఎం ఎ రఫియె నయిం,సత్తర్,ఎం సాయిరాం ,సిబ్బంది గణేష్,నాయకులు దోనికెన నారయణ, అరె రమేష్,ఉపాధ్యాయులు సత్యస్వామి,అనిల్ ,కోల రమేష్,విజయలక్ష్మి,విశ్వంత్,ముత్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు మరియు పిడుగులతో నష్టపోయిన రైతాంగము మరియు ప్రజలు ఆదుకోవాలి



**హుస్నాబాద్ ,మార్చి 18( ప్రజా మంటలు)** :హుస్నాబాద్ నియోజకవర్గంలో అకాల వర్షాల ద్వారా రైతాంగము పూర్తిగా నష్టపోయిన పరిస్థితి ఉన్నది గతంలో తీవ్రమైన ఎండల ద్వారా బోర్లు బావిలో వెళ్ళిపోయి వరి ఎండిపోయిన పరిస్థితి ఏర్పడ్డది మొల్గే నక్క మీద తాటిపండు పడిన విధంగా అకాల వర్షాల ద్వారా ఏదో కొంత రైతులు వరి మరియు మొక్కజొన్న కాపాడుకుంటే నిన్న ఈరోజు పడ్డ వర్షాల ద్వారా పూర్తిగా నష్టపోవడం జరుగుతుంది అలాగే మామిడి తోట రైతులు కూడా అకాల వర్షం ద్వారా పూర్తిగా మామిడి రాలిపోయి నష్టపోవడం జరిగింది లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టి చేతికొచ్చే టైం లో అకాల వర్షాలు మరియు ఈదురు గాళ్లు వల్ల పూర్తిగా నష్టపోయినారు కాబట్టి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ అధికారులు మరియు రెవెన్యూ అధికారులతో గ్రామ గ్రామాన పర్యటించి నష్టపోయిన అంచనాలు వేసి పరిహారం ఇవ్వాలని భారతీయ కిసాన్ డివిజన్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి కోరడం జరుగుతుంది గతంలో కూడా అకాల వర్షాలు మరియు ఎండిపోయినటువంటి వరి మరియు పళ్ళ తోటలు నష్టపోయిన అంచనాలు వేసుకొని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అంచనాలు వేసి రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు మామిడి తోటలకు ఎకరానికి 50వేల రూపాయలు ఇవ్వాలని భారతీయ కిసాన్సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.

## ధర్మారం ఆదర్శ పాఠశాల లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



**గొల్లపల్లి మార్చ్ 18 ప్రజా మంటలు** :స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాల లో ముందస్తు ఉగాది శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించామని ప్రిన్సిపల్ తెలిపారు అనంత రంప్రిన్సిపాల్ మాట్లాడుతూఅరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న పాఠశాల విద్యార్థులు అందరూ ఇంటి దగ్గర నుండి తీసుకువచ్చిన బెల్లం,చింతపండు,కారం,వేపపువ్వు,మామిడి కాయ,ఉప్పు (షడ్రుచుల) ను కుండలలో కలిపి తెలుగు సాంప్రదాయ ఉట్టి పడేలా పచ్చడి తయారు చేసి ఉపాధ్యాయులకు అందించారు.మన తెలుగు సంస్కృతి సాంప్రదాయ ల ద్వారా విద్యార్థులక్జ్ఞనం పెరుగుతుందని,ప్రతి మనిషి జీవితం లో ఈ షడ్రుచుల వలె తీపి ,చేదు అన్ని రకాల అనుభవాల మేళవింపుతో ఆనందం ,దుఃఖలను సమాన రీతి లో స్వీకరిస్తూ మన జీవన కొనసాగింపు జరుగుతుందని,విద్యార్థులు అందరూ కూడా గెలుపు , ఓటములను స్వీకరిస్తూ ఈ నూతన పరాభవ నామ సంవత్సరం లో పరాభవం చెందకుండా అందరూ విజయం సాధించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో బస్సు సౌకర్యం కోసం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు సర్పంచుల వినతి**



**రాయికల్, మార్చి 18 (ప్రజా మంటలు):** రాయికల్ మండలంలో పలు గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మండల సర్పంచులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌తో కలిసి జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పనను వారి కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా వడ్డెర కాలనీ, ధావన్‌పల్లి, వస్తాపూర్, ఇటిక్యాల, మూటపల్లి, కొత్తపేట, చర్ల కొండాపూర్, అయోధ్య ఎస్సీ కాలనీ, కిష్టంపేట, తాట్లవాయి, బోర్నపల్లి గ్రామాలతో పాటు సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి, పోతారం గ్రామాల్లో సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా రూట్లలో కొత్త బస్సులు నడపాలని, ప్రస్తుతం ఉన్న బస్సుల సమయాల్లో మార్పులు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. గతంలో రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులను కలిసిన సందర్భంగా జగిత్యాలకు అదనపు బస్సులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని కూడా పేర్కొన్నారు. అలాగే ఎండీ నాగిరెడ్డిని కూడా కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు.సర్పంచులు, ప్రజాప్రతినిధుల వినతిని పరిగణనలోకి తీసుకుని త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ కల్పన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డిపో కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు సిబ్బంది శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల సర్పంచులు, ముఖ్య నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

**దావ వసంత సురేష్**



**జగిత్యాల మార్చి 18 (ప్రజా మంటలు) :**పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముస్లి ం సోదరులు మరియు బిఆర్ఎస్ నాయకుల తో కలిసి పాల్గొనడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కెసిఆర్ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారు..రంజాన్ తోఫా.. షాదీ ముబారక్..అమలు చేశారు అధికారికంగా ఇఫ్తార్ విందు బి ఆర్ ఎస్ హయంలో ఏర్పాటు చేశారు అని అన్నారు.పేద మైనార్టీ విద్యార్థుల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది.మైనారిటీ లకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఐల్నేని వెంకటేశ్వర్ రావు కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్ అవారి శివ కేసరి బాబు హరీష్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు మైనార్టీ నాయకులు రియాజ్ ఖాన్ ఆసిఫ్ జూనిడ్ అసిం సవన్ కమల్ జబెర్ ఫయాజ్ చాంద్ ఆరిఫ్ సాజిల్ బి.ఆర్.ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ బండారి విజయ్ రెడ్డి ప్రశాంత్ రావు చింతల గంగాధర్ బండి వంశీ బాబు అనురాధ మల్లీశ్వరి మానస మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదానం

**మెట్పల్లిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు**



**మెట్టుపల్లి మార్చి 18 (ప్రజా మంటలు దగ్గుల అశోక్) :**మెట్టుపల్లి పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల జగన్ గౌడ్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మైలారపు రాంబాబు, పుల్ల జగన్ గౌడ్ మరియు పుల్ల శ్రీనివాస్ గౌడ్‌లను శాలువాతో సన్మానించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ప్రజలు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

